


ఓ పద్ధతి పాడూ లేకుండా యాంత్రికమైన నాగరీకపు ఇరుకు చట్రంలో పడి జరిగే ఈ పట్నవాసపు పెళ్ళిళ్ళకు వెళ్లి వెళ్ళి అసలు ఏ పెళ్ళికయినా వెళ్ళటం అంటేనే విసుగొచ్చి వికారం పుట్టే సమయానికి - అననాంలో పెద బావాజీ గారింట్లో పెళ్ళికి ఆదరమైన పిలుపులొచ్చాయి. పీకల మీద కొచ్చిన పనులెన్నున్నప్పటికి అన్నిటికి సొడ్డు పెట్టేసి సాంప్రదాయ సిద్ధంగా జరిగే ఆ పల్లెటూరు పెళ్లికి ఓ రోజు ముందుగానే వెళ్ళాం ఇంటిల్లిపాదిమీ.

పెదబావాజీ మాకే కాదు విజయనగరం జిల్లాకంతటికి పెదబావాజీయే. భూపతిరాజు వెంకటపతి రాజుగారట, ఎవరండి అనడిగితే ఎవరేనా తెల్లమొహం వేసేస్తారు - 'పెదబావాజీగారా అలా చెప్పండి -" అంటారంతా.

అంచాత మా జిల్లాలో రాజకుటుంబాలకు ప్రసిద్ధి చెందిన డెంకాడ, [illegible]సపాటిరేగ, అలమండ, జొన్నవలస, భీమాలివూళ్ల నించి పెద్ద ఎత్తున తర్లి వొచ్చారు రాజులంతా. సరే ఇటు పోలిపల్లి అటు సరిపల్లి మొదలైన చుట్టు పక్కల వుళ్ళన్ని పెళ్ళికి రెండు రోజులు ముందునించి అననాం లో మకాం పెట్టేసాయి.

ఊరంతా పందిళ్ళే. ప్రతి గుమ్మానికి తోరణాలే. చిన్నా పెద్దా, పిల్లా, ముసలి, ముతకా వూరు వూరంతా పెళ్ళి సందడే. ఆ అభిమానాలు, ఆ భోజనాలు, ఆ మర్యాదలు, ఆ పలకరింపులు, ఆ ఆసికాలు, ఆ పరాచికాలు, ఆ ఫలహారాలు, ఆ భోజనాల - ఓహ్ వీటన్నింటికి మొహం వాచిపోయిన నా మనసంతా పులకింతతో ఉద్విగ్నభరితమయిపోయింది. ఆ మధురమయిన అనుభూతిలోంచి దొర్లి పోతున్న కాలంలోంచి జారిపడే ప్రతి క్షణం గుండె అట్టడుగు పొరల్లో నిక్షిప్తపరచుకోవాల్సిన చిత్రమైన ఓ జ్ఞాపకం.

అదుగో, అక్కడ, ఆ పెళ్ళిలో, అనుకోకుండా అప్పుడుపూడిపడ్డాడు మా బలభద్రరాజు. ఆ అనుకోకపోవడం నేనొక్కణ్ణే కాదు. పెళ్లికి వేంచేసిన రాజుల్లో ఏ వొక్కరు అనుకోలేదు. స్వయానా బావమరిదే అయినా మా పెదబావా కూడా అనుకుని వుండరు - బలభద్రం ఈ పెళ్ళికి వొస్తాడని.

అలా అని రాలేకపోవడానికి బలభద్రం దూరాభారాన్నేం లేదు. రాజమండ్రి నించే అయినప్పటికి - కాలు కదపటానికి కూడా తీరికుండనంత బహుముఖ వ్యాపకస్తుడతను. అదీగాక, అప్పుడెప్పుడో మూడో మేనల్లుడి పెళ్ళిలో మాటామాటా వొచ్చిన దగ్గర్నించి పెదబావాజీతో మాటామంతీ లేదతనికి. ఆ కారణాన పెదబావాజీ కూడా ఈ ఆఖరమ్మాయి పెళ్ళికి అందరితోపాటుతో కార్డు ముక్క పడేసి వూరుకున్నారు. పిలుపులు సబవుగా లేనందున కూడా ఆఖరి మేనకోడలి పెళ్ళికి బలభద్రం ఖచ్చితంగా రాడనే అనుకున్నారంతా.

అందరికి ఆశ్చర్యం కలిగించే విధంగా పెళ్ళిరోజు మధ్యాహ్నపు భోజనాల వేళప్పుడు పెద్ద కారులో వొచ్చి అట్టహాసంగా దిగేడు బలభద్రరాజు. ఏంరా దద్దా అంటే ఏంరా దద్దా అనుకునేంత చనువు మా యిద్దరిమధ్యా వున్నా, భోజనపు ఏర్పాట్లు హడావుడిలో వుండి- బలం రావడం చూసికూడా నవిగట్టుకు వెళ్ళి పలకరించలేదు నేను. మిగతా మా దద్దయ్యలంతా ఎక్కడి పనులక్కడ వొదిలేసి వెళ్ళి అతని డాబూ దర్పం చూసి. అది అతగ్గాడికి కావాలి. అదే నాక్కిట్టదు. ఎంచేతో అతని అట్టహాసం మొదట్నుంచి నాకు వొళ్ళు మంటే.

కన్నా మిన్నా కానంత ఆస్తి ఎంతుందో అలమండ కాకర్ల పూడి వారికి తలపాగరూ అంతే వుంది. ఆ రెండింటికి వొక్కడే వారసుడైన బలభద్రానికి ఆస్తిపాస్తులున్నా - ముగ్గురు కొడుకులికి పెళ్ళిళ్ళు చేసి మరిన్ని లక్షలు సంపాదించేడు కట్నాల కింద. తన అజమాయిషీ లో నడుస్తున్న నాలుగు రకాల వ్యాపారాల్ని నలుగురు కొడుకులకి పంచియిచ్చేసాడు. ఆ తండ్రికి తగ్గ కొడుకులే వాళ్లూను . వ్యాపార వ్యవహారలలో తండ్రిని మించిన వాళ్లును. వాళ్ళ నిర్వాకం మీద నమ్మకం గట్టిగా కుదిరి మరుక్షణంనించీ మరా వ్యాపార వ్యవహారాల జోలికి వెళ్ళలేదు బలభద్రం. దాంతో పూర్తి తీరుబడి అయిపోయిన కాలాన్ని సంఘసేవలోకి మళ్ళించాడు.

అయిదారేళ్ళనుట్టి రాజన్నగదిలో సంఘసేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ మంచి పేరు గడిస్తోన్న సంగతి పేపర్ల ద్వారా తెలుస్తోంది. చిన్నప్పట్నుంచి ఏదో ఒకటి గడించడంలో వ్యసనం అతనికి. అయితే ఆ కీర్తి కోసం చాలావరకూ డబ్బు కూడా ఖర్చు పెడుతున్నాడంటూ అందరంతా. పేపర్లలో ఒచ్చే నిలువెత్తు సైజు అతని ఫోటోలు - అవేకాక సంస్థలకు అతని గౌరవాధ్యక్షపదవులూ మీటింగుల్లో గంటలు తరబడి ఇచ్చే అనర్గళమైన అతని ఉపన్యాసాలు - నిజమై, సంపాదించిన డబ్బుకు సరైన ప్రయోజనమై చేకూరుతున్నాడని - మా కుటుంబాలలో అతన్ని కీర్తిస్తునే వున్నారంతా. అతగాడి ఈ ఖర్చుకి పరమార్థం ఖచితంగ ఏదో గడింపు వుండుంటుందన్న నా నమ్మకం నాకుంది. ఎంచేతా అంటే మనం చేసే ఏ మంచిపనికి ప్రచారం అవసరం లేదని నా అభిప్రాయం.

అంచాత, నా ఒక్కడికే మట్టుకు మితిమీరుతోన్న అతగాడి ప్రచారం సహించటం లేదు. అంచేత, చిన్నప్పట్నుంచి చెట్టా పట్టా లేసుకుని తిరిగిన బలభద్రం అంటే ఎంత అభిమానం వుండేదో అంత ఏవగింపుగా వుంటోంది ఇప్పుడు నాకు. మరీ మొగపెళ్ళి వారికి భోజనాల ఏర్పాట్లలో తలమునకలయి తిరుగుతోన్న వాణ్ని చూసి పలకరించాల్సొచ్చినా ఏం? అదుగో ఆ టెక్కూ దాబూ చూస్తేనే నాకు ఒళ్ళు మండేది డబ్బూ పేరు వుందనే అహంకారం క్రింద అభిమానాన్ని అణగదొక్కుకు బ్రతికే వాళ్ళన్నేను క్షమించలేను. ఆ కారణం చాత కూడా నిగట్టుకువెళ్ళి బలభద్రాన్ని పలకరించడానికి మనసొప్పిందికాదు నాక

విపరీతంగా పనులు చెయ్యటం వల్ల కలిగిన అలసట వల్లా, అపరిమితమైన భోజనం చెయ్యటం వలన వచ్చిన భుక్తాయాసం వలనా, అంత హడావిడి లోనూ సందు చూసుకుని వరహాలరాజు బావగారి సావిట్లో పడుకున్నాను. వాల్చీవాల్చగానే నిద్ర కమ్మేసింది.

"—— పిల్లలకు పెళ్ళిళ్ళు చేసే సందర్భాల్లో సాంప్రదాయాలూ కట్టుబాట్లూ అంటూ మనం ఇంకా రాతియుగంలోనే వున్నాం మాష్టారూ—"

"—— వొచ్చిన చిక్కు ఎక్కడొచ్చిందంటే - ఏ పనైనా అవతలి వాడెవడో చేసిందాకా మనం చెయ్యం. చెయ్యనేమిటి చెయ్యడానికి దమ్ముండదు మనకి. అదే బెంగాలీ వాడో మళయాళీ వాడోఅయితే ఈ అనుకోడాలూ ఆగిపోడాలూ జాం తానై చేసిచూపిస్తాడు. అంచేతే విషయంలోకొచ్చిందే అక్కడొచ్చిన సాంఘిక విప్లవం మన ప్రాంతాలరాటం లేదు....." తెలివొచ్చినా ఇంకా వొదలని చిన్న బద్ధకం తో పడుకున్న వాణ్ణి పడుకున్నట్టుగానే బలభద్రరాజు చెప్తోన్న మాటల్ని కళ్ళాడిస్తో వింటోన్న నా దగ్గిరగా వచ్చి ........

"లేచేరా మావయ్యా మీ కోసం తాతయ్య నాలుగదు సార్లడిగేరు. మా సావిట్లో పడుకున్నారు లేవనావడిగితే పడుకోనీ పడుకోనీ అన్నారు. ముందీ ఫలహారవూ టీ పుచ్చుకోండి ..." అంటూ జీడిపప్పు పకోడి ప్లేటూ టీ అందించి తుర్రుమంది సరస్వతి.

# సంస్కారం

## ఎ. లక్ష్మీ రమణారావు

మెరికలాంటి చురుకైన పిల్ల. వరహాలరాజు బావగారి ఆఖరమ్మాయి. చిదిమి దీపం పెట్టుకోవాల్సినంత అందమైన పిల్ల. చిన్నట్నుంచి చూస్తున్నాను కదా - ఒక్కలా చేస్తోంది. పెళ్ళి పనులన్నీ ఆయినా ఆ మొహంలో అలసట లేదు. చిరునవ్వు చెరగలేదు. సరస్వతి నా దగ్గిరనుంచి తిన్నిగా బలభద్ర రాజు లెక్చర్లు దంచుతున్న ఆ గుంపు దగ్గిరకెళ్ళి పనీపాట లేకుండా బడాయి కబుర్లు వింటూ కూర్చున్న రాజులందరికి పట్టించుకొచ్చిన ఫలహారాలు, టీలూ అందించి ఇలా వెళ్ళిందో లేదో మళ్ళీ అలా అందుకున్నాడు బలం.

"........ ఎక్కడో దాకా ఎందుకు . ఇదుగో మా వరం కూతురు సరస్వతి సంగతి ఏమయింది? దాని బతుకిలా అధ్వాన్నం కావటానికి కారణం మనం కాదా? వొట్టి మూర్ఖపు చాదస్తాలవల్ల కాకపోతే పుస్తె కట్టిన మొగుడు పునస్సంధానం కాకుండానే వాడి ఖర్మ చాలి వాడు ఛస్తే ఇరవయ్యో ఏడేనా నిండని దీని బ్రతుకు ఇట్లా కాలిపోవాలా? ఆచారం పేర సాంప్రదాయం కాదనే సాకుతో మనమ కలిసి ముక్కుపచ్చలారని దాని బతుకు బుగ్గి చేసేదానికి నైతికంగా మనకేం హక్కు ది...?" అంటూ బలభద్రం నలుగుర్ని దీసి అడుగుతున్న వేళకి అగ్గిపుల్ల అంటు పడింది నాకు. అందుకని లేచి అక్క వెళ్ళక తప్పింది కాదు.

నువ్విక్కడే వున్నావుటోయ్ దద్దా నన్ను చూస్తూ పలకరింపుగా అన్నాడు "ఇక్కడలేను . అల్లక్కడ పడుకున్నాను గంభీరోపన్యాసానికి తెలివొచ్చిసిందోయి అన్నాను సిగరెట్టు ముట్టించుకుంటూ.

"ఇదండి మన రాజుల వరస. మంచీ అని ఓ ముక్క కాస్త గట్టిగా చె నుకోండి. అది ఉపన్యాసమైపోతుంది మరి? మనకి తట్టదు. ఒకళ్ళు చెబితే కెక్కదు. కన్నకి మయ్యే ప్రపంచంలా ఎం మనవూ మన మర్యాదలూ, మన సాం దాయాలు, మన ఆచారాలూ , మన రాలూ. దాని వల్ల కళకళ్ళాడుతూ బ ల్సిన ఈ సరస్వతికి మనవేం మిగులుస్తునా బతికున్నాళ్ళూ మన ఇళ్ళల్లో చాకిరీ చచ్చేదాకా దాని కళ్ళల్లో కన్నీ ళ్ళూ మరి దీన్నేమనాలి?......." గంభీరోపన్యా అన్నందుకు ఒళ్ళు మండినట్లుంది బ ద్రానికి. ఏం నాకేనా మండన్ది?

మనం మనం అంటున్నావు. ఆ మ అంటే ఎవరోయి దద్దా? పోనీ ఆ మ లో నువ్వున్నావా -" మా తంగడుబిల్లి ల్లుడి గారి పక్కన చతికిలబడుతూ సూ నేనడిగిన ప్రశ్నకి బలబద్రానికి గొప్పక వచ్చేసినట్లు గ్రహించేసిన మా ప్రభువుల రంగులు వెలసిపోయిన మీసాలమీది ము పుటాలెగరేస్తూ నా వేపు చర్రుమని చ రు. నేను పకోడీల్లో దాక్కున్న జీడిపప్పు ఏరి నోట్లో వేసుకుంటున్నాను. "వున్నా నువ్వున్నావా అని ఎకసెక్కంగా అడ రలేదోయి కొవ్వాడదత్తుడు బాబూ... న ను..... వుండి ఏం చెయ్యగలిగానూ? మీ మ త్వాల్ని మార్చగలి గానా -" నామీద అం ఎగిరిపడి, సాంబ్రడంగి బుల్లిరాజుగారి తిరిగి "మాబావమరిదితో లక్షా ఏభై చెప్పొన్నాన్నగారు. ఇంకో మాట క

అన్నానుస పోనీ ఆ సాహసం నువ్వు చెయ్యలేకపోతే నా నెత్తిన పెట్టు దాన్ని రా మండ్రి తీసుకెళ్ళి అభ్యుదయభావాలుండే వ రెండో పెళ్ళి కుర్రాణ్ణి చూపి ముడి పెట్టే స్తానా - ఇక్కడ అందరూ అంటే వ న్న కదా అంటారు. అన్ని వేళ్లెక్కచెయ్యనా అన్నాను. విన్నాడా -?" నా వేపు తిరిగి అడిగే పు బలం. "అంటే - అభ్యుదయభావాలన్న మనవ రకూ చెప్పడానికి మాత్రమే న న్నమాట. వుండవలసింది మట్టుకు ఇంకెవరి కో. ఆచరించవలసిన భాధ్యతా అవతల వాడిదే.

శభాష్ బాగుందోయ్" అన్నాను ! ళ్ళుమండి. "అంటే పనిగట్టు కన్నాతో సచిపెట్టుకోడంగాకపోతే ఏవిటండి దత్తు బాబు వుద్దేశం. ముక్కుపచ్చలారని వయ ులో తల చెడిన పిల్ల చీకటి బ్రతుకులో ి న్న దీపం వొకటి వెలిగించండయ్యా అని చేప్పడం తప్పన్న మాట. నేనన్న ఆ మా ు వినడానికే సహృదయం లేనివాళ్ళకి ఆ ంస్కారం ఎక్కణ్ణించి వస్తుంది -? బలభ ం నోరు మరింత పెద్దది చేసేడు. "విషయ న్ని పక్కదారి పట్టిస్తున్నావోయి బలం -" అన్నాను తాపీగా. "ఎవరు పక్కదారి ప ిస్తున్నారు మీరు చెప్పండి మాష్టి. మన మ ర త్వాలు విడిచి పెట్టి సరస్వతి పెళ్ళి చెం ్యడం మన సంస్కారం అని నేను చెప్తా ే టే మీరిం కోటేదో మాట్లాడతారేమిటి? ుగా నేను పక్కదారి పట్టిస్తు న్నానంటారేమి ి -" బలం గొంతుక మరింత పెద్దది చేసే ు.

"నో సంస్కరణ చేద్దామను న్నప్పుడు ఇంకోడి న ుం మనం కట్టడం కన్నా మనం నడుం కట్టుకవడంలోనే ఎక్కువ సంస్కారం వుంటుందే నోవోయి బలం -" బలభద్రం మొహంలో కి సూటిగా చూస్తూ నేననేసరికి - "ఆ ి ర్తో అపకీర్తో నానెత్తినే వేసుకుని దాని పెళ్ళి నే జరిపిస్తాను మీరు వూ అనండి" బలభద్రం అన్న ఆ మాటకి మా ప్రభువుల్లో ఎ రో "శభాష్" అన్నారు.

"ఏ ి - ఎవడో తలమాసిన రెండో పెళ్ళి వా డికిచ్చా ?" "చేసుకునే ధైర్యం ఎవడికేనా వుంటే మొదటి పెళ్ళికొడుక్కే ఇచ్చి చే స్తాను చూపించవోయి దద్దా -" "అదే దద్దా ఇందాకట్నుంచి నేనంటోందీనూ ... ఆ ధైర్యం అన్నది ఇంకోడెవడికో వుండాలి.....మరొకడికి చెప్పే గడుస్తనం మాత్రం మనకుంటే చాల్నా సమాజంలో ఏ .సంస్కరణయినా దానంతటదే పుట్టుకొచ్చేస్తుంది అనీ -" ఝళ్ళీ దెబ్బ కొట్టేసరికి బలం గిలగిల్లాడి ో తూ - "అదుగో ఆ డొంక తిరుగుడు మాటలే వొద్దోయి దత్తుడూ....."

" ందులో డొంకతిరుగుడేంలేదద్దా.నిజంగా నువ్వు సంస్కర్తవి అయిన ప్పుడు చిరంజీవి సరస్వతి పరిస్థితి ఎడల నీకు నిజమైన సానుభూతి గనక వుంటే మీ బావమరిది వరహాలరాజుగారి మీద అభిమానం చేత మీ నాలుగోవాడి కా పిల్లని చేసుకుంటే మేం అందరం సంతోషిస్తాం-" అన్నేననేసరికి బలభద్రం మొహం ఎర్రగా కందగడ్డలా తయారైపోయింది. చుట్టూవున్న రాజులం దరూ ఉవునాలో కాదనాలో తేల్చుకోలేని స్థితిలో అయోమయంలో పడ్డారు. ఏం మాట్లాడాలో తోచక అసహనంగా వున్నారు.

"నీ నెత్తి తేలు వుందని చెప్తే నీ చేత్తోటే తీసేమన్నాట్ట వెనకటికెవడో నీలాటి వాడే-" జరిగింది మింగుడు పడక హేళనగా అన్నాడు బల బద్ద్రరాజు .

"ఏదైనా వొక విషయాన్ని సంస్కరించాలనుకోడం కూడా అంతే ప్రమాదమైంది. ఎదుటి వాడి నెత్తి మీదున్న తేలును ముట్టుకోగలిగితే ధైర్యం వున్నప్పుడే వాడి నెత్తి మీద తేలు వుందని చూపించు. చెప్పడం.ఎప్పుడూ తేలికవుతుందంటే మనం చేసి చూపించగలిగినప్పుడు-" అంటోన్న నన్ను ఆపి


"పదవోయి దత్తుడు అవతల బోలెడు పనుంది-" అంటూ లేచారు.

పెంద్రంగిబుల్లి రాజుగారు . తతిమ్మా రాజుల్లూ లేచి నిలబడ్డారు. తలకొట్టేసి నట్లయింది బలభద్రానికి. ఆ అవమానాన్ని సహించలేకపోయేడు.

"వొకనిముషం వుండండి నాన్నగారూ .....దత్తుడు బాబు తనే తెలివైనవాడునను కుంటున్నాడు. చెప్పడం తేలిక కాదంటూనే నాకు నీతులు చెప్తున్నాడు. తలనొప్పిఅయినా తన దాకా వస్తేనే కానీ తెలెదని. ఏది ఆ పిల్లమీద అంత సానుభూతీ అభిమానామూ వుంటే ఏం వరహాలరాజుగారు నాకు బావమరిదే గాని ఆయనకి వ్యయానా మేనత్త గారి కొడుక్కూడా కదా. ఆ ఔదార్యమేదో చూపితచి తనక్కూడా ఓ పెళ్ళిగాని కొడుకున్నాడు గదాఅతడికి చేసు కోవచ్చుకదా. చేసుకోమనండి చూదాం ఆయనకి ఏ పాటి ధైర్యం వుందో ....." బలభద్రం నిలువెల్లా ఊగిడోతూ ఊరంత నోరు చేసికసనీ సరికి అవతల పెళ్ళిపమల్లో వున్న వాళ్ళంతా ఎక్కడి పనులక్కడ ఆపేసి పరుగెత్తకుచ్చేసేరు.

"ఏమిటోయ్ దత్తుడు బాబూ గొడవా?" అంటూ పెదబావాజీ కూడా పరుగెత్తు కొచ్చేసారు. తంగుడు బిల్లి సూర్యుడు బాబు బలభద్రంతో ఏదో సర్ది చెప్పబోతుంటే - విదిలించేసుకుంటూ,

"మీరుండండి మాష్టి చేప్పడం తేలికనీసేడు దత్తుడు బాబు. ఒప్పేసు కున్నాను. మరి చెయ్యడం ఎంత కష్టమో కుడా అం



నికి తెలిపి రావాలి కదా. నాక ధైర్యం లేదం డీ. నేను పిరికివందని-వారి వ ాటల గొడ్డుని . రైత్ మరి నన్ను ఇన్ని మాట న్న కొవ్వాడ దత్తుడు బాబు గారు చేత పిరుడవునో కాదోవది మందికి తెలియాలి కదా. అంచేత చేసుకోమనండి నో తల చె క పిల్లని తన ఆఖరి కోడలిగా. ఏం మాట ద్దేం? తన దాకా వచ్చే సరికి నోరు పె శ్రేం -?" వీరా వేశంతో వీరంగం చేసేస్తున్న అతడ్ని పట్టు కునాపి,

"ఏమిటోయ్ బలబద్ధ( జు ఆ మడత పేచీ. నీరంటే అన్నారు గాని దత్తుడు బాబు గారేం ఆ పిల్ల పెళ్ళి ఊ త్తలేదు గదా. పెళ్ళి లోఈ రభసేవిటోయ్ అవతల మగ పెళ్ళి వారు మ వ గురించే మకుంటారు? చాల్చాలు గానీ - పదండి! -" అంటూ మందలించిన పెద బావాజీ 7 రిని కూడా ల లక్ష్య పెట్టకుండా,

"ఉండండి బావగారూ. ఇవాళ దత్తుడు బాబో నేనో తేలిపోవాలి-"

పట్టిన పట్టు విడవకుం నా అంటోన్న బలభద్రాన్ని నవ్వుతో చూ: గా తల తిప్పి చుట్టూరడి కట్టేసిన రాజులం దర్లోనూ వెదికి చూసేను. అదుగో అల్లా వె: కాతల మనుని అనుపించేడు. గుంపును ఓ ఖ్చుకొని నిము షంలో నా ముందు కొచ్చి ల్చున్న అతడి ని చూసి రాజులంతా ఆ ్చర్యపోయారు. అల్లంత దూరంలో వున్న పెద బావాజీ గారి పావిడి గది తలుపు సంపుల్లోంచి ఊపిరి బిగపట్టి చూస్తున్న ఆడవాళ్ళల్లో నాక్కావలసిన రెండు కళ్ళు నాకవు పడి మౌనంగా నవ్వేయి.

"శివాజీ-" నాఎదురుగ నిల్చున్న ఆఖ రబ్బాయిని పిలిచేను.

"చెప్పండి బావాజీ-" జరిగింది విన్నా వుటోయ్" "అంతా విన్నా ు బావాజీ".

"నా ఉద్దేశ్యం గమని ంచే వుంటావు కదా" "తెలిసింది బావాః"

"మరి నీ నిర్ణయం"


"మీ నిర్ణయాన్ని గౌరవి ంచడమే బావాజీ

వెంటనే నేను పక్క ి వున్న పెద బావాజీ రెండు చేతులూ ట్టుకుని "మీరు అనుమతించి ఆశీర్వదించేట్టయితే ఈ రాత్రి లగ్నానికే ఈ పందిట్లో మా అబ్బాయి వివాహం సరస్వతి తో జరిపిస్తాం పెద బావాజీ" అనేసరికి

"ఏమికా తొందర పాటు దత్తుడు బాబూ" అన్న పెదబావాజీతో

"లేదు తాతగారూ, ఈ లగ్నంకే మా పెళ్ళి జరగాలి" మావాడనే సరికి వెనుక నుంచి మావరహాలరాజు బావగారొచ్చి నన్ను కౌగలించు కున్నారు.

"పదండి పదండి లగ్నానికేర్పాట్లు చూడాలి-" అంటూ రాజుల్నందర్నీ లేవదీ సేను. ఎక్కణ్ణుంచొచ్చిందో సరస్వతి "మావయ్యా" అంటూ కాళ్ళ మీద పడబో తు ఉంటే అడ్డుకుని అక్కున చేర్చుకున్నా పెదబావాజీ కళ్ళల్లో తడి. "మాంగ తంతునానేన మమ జీవన హేతునా బధ్నామిసుభగే" ఒకే లగ్నానికి కమ్మల వంగా రెండు పెళ్ళిళ్ళూ జరుగుతూ వుం చేతిలోఅక్షంతలు పట్టుకుని మా బల రాజు కొసం పందిరంతా గాలించి వెతి ఎక్కడా అయిపులేడు! పందిరికవతల తు లాంటి అదని కారుజాడా కనపళ్ళే అయినా మనుఖండబట్టక అడిగితే "అదె డో ఉడాయించేసేడు-" వెవకనించి ఎ నవ్వుతూ అన్నారు. దాంతో - అక్షింతల పాటు నవ్వులూ కురసాయ వధూవ మీద!




DISTRIBUTORS:
SPECTRUM ELECTRONICS
RAMAMANDIRAM ROAD
GOVERNORPET VIJAYAWADA 520002
PHONE : 64015